అరోరా కాలనీలోని ఫ్రాన్స్ క్యాంపస్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులు

చెల్లించిన డబ్బు తిరిగి ఇవ్వాలని కోరుతూ.. ఫ్రాన్స్ క్యాంపస్ కార్యాలయం వద్ద విద్యార్థుల ఆందోళన

వెంగళరావునగర్, ఆగస్టు 6: ప్యారిస్‌లోని మాస్టర్స్ ఇన్ మేనేజ్‌మెంట్ కోర్సులో ప్రవేశానికి చెల్లించిన డబ్బులు రీఫండ్ చేయాలని డిమాండ్ చేస్తూ బాధిత విద్యార్థులు మంగళవారం బంజారాహిల్స్ రోడ్ నం.3, అరోరా కాలనీలో ఉన్న ఫ్రాన్స్ క్యాంపస్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత విద్యా సంవత్సరంలో మాస్టర్స్ ఇన్ మేనేజ్‌మెంట్ కోసం మొత్తం 22 మంది విద్యార్థులు.. ఒక్కొక్కరం రూ.5 లక్షల చొప్పున ఎస్ ల్యాప్ ప్యారిస్ కాలేజీలో ప్రవేశానికి చెల్లించామన్నారు. పలు కారణాల వల్ల 21 మంది విద్యార్థులకు వీసా రద్దు అయ్యిందని, వీసా రద్దయిన 45 రోజుల్లోపే తమ ఖాతాల్లో నగదు జమ కావాల్సి ఉన్నా.. ఇప్పటికీ డబ్బు జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుమార్లు యూనివర్సిటీ అధికారులను సంప్రదించగా, 16 మంది విద్యార్థులకు 50 శాతం మేర రీఫండ్ చేశారని, ఇంకా ఐదుగురు విద్యార్థులకు పూర్తి స్థాయిలో.. మిగితా వారికి 50 శాతం రీఫండ్ రావాల్సి ఉన్నదని తెలిపారు. మొత్తం రూ.60 లక్షల వరకు రావాల్సి ఉన్నదని పేర్కొన్నారు. పలుమార్లు వారికి మెయిల్ చేసినా స్పందన లేదన్నారు. ఈ విషయమై ఫ్రెంచ్ ప్రభుత్వ పెద్దలకు కూడా తాము మెయిల్స్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలకాని సురేశ్, కరీముల్లా, సయ్యద్ అబ్దుల్ హమీద్, ఇంతియాజ్, షేక్ హబీబుల్లా, వసీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాల బస్సు బోల్తా

పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలు

బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం

కేసు నమోదు చేసిన మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 6: కాటేదాన్‌లోని ఓ ప్రైవేటు పాఠశాల బస్సు డ్రైవర్ అజాగ్రత్త వల్ల బోల్తా పడింది. బస్సులో ఉన్న కొంతమంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన మంగళవారం సాయంత్రం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. కాటేదాన్ టీఎన్‌జీవోస్ కాలనీ మణికంఠ హిల్స్‌లో పయనీర్ కాన్సెప్ట్ హై స్కూల్‌ను నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలకు సరైన రోడ్డు మార్గం లేదు. గుంతలమయంగా రోడ్డు ఉండటంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే మంగళవారం సాయంత్రం పాఠశాల ముగిసే సమయంలో బస్సు డ్రైవర్ ఆదిల్ బస్సును పాఠశాల ఆవరణలోని ఓ ఎత్తయిన ప్రదేశంలో నిలిపాడు. అనంతరం బస్సుకు హ్యాండ్ బ్రేక్ వేసిన ఆదిల్.. బస్సు దిగి కిందకు వెళ్లాడు. పాఠశాల సమయం ముగియడంతో విద్యార్థులు తమ ఇంటికి వెళ్లేందుకు ఆ బస్సు ఎక్కారు. అయితే, విద్యార్థులు ఆడుకుంటూ బస్సు హ్యాండ్ బ్రేక్‌ను తొలగించారు. దీంతో ఒక్కసారిగా బస్సు అతివేగంగా వెనక్కి వచ్చింది. అక్కడే పార్కు చేసి ఉన్న ఓ ఇండికా కారును ఢీకొని బోల్తా కొట్టింది. బస్సులో ఉన్న విద్యార్థులు కేకలు వేయడంతో వెంటనే స్పందించిన స్థానికులు.. పిల్లలను బయటకు తీశారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 30 మంది విద్యార్థులు ఉన్నారని, అందులో పలువురికి గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. అనంతరం జేసీబీ సహాయంతో బోల్తాపడిన బస్సును తరలించారు. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బస్సులో ప్రయాణిస్తున్న చిన్నారులకు తీవ్ర గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. నిర్లక్ష్యంగా బస్సులు నడిపే డ్రైవర్లు, పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ అధికారులను ప్రజలు కోరారు.

గాయాలకు గురైన విద్యార్థులు

పయనీర్ కాన్సెప్ట్ స్కూల్ బస్సు బోల్తా పడిన ఘటనలో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి. ఇందులో 6వ తరగతి చదువుతున్న ఎన్.అభిషేక్, 7వ తరగతి చదువుతున్న దీపక్, ఎం.జేష్, కాతీఫ్, విశాల్, ఆకృతి, 8వ తరగతి చదువుతున్న భాగ్యలక్ష్మి, 9వ తరగతి చదువుతున్న ప్రభాకర్, కాషఫ్, నిహారిక, ఆయుషి, 10వ తరగతి చదువుతున్న వైష్ణవి ఉన్నారు. వీరిని చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

విద్యార్థులను పరామర్శించిన..

ఈ ప్రమాదంలో గాయాలకు గురైన విద్యార్థులు స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విద్యార్థులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్, మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్, మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ నరేందర్, ఎంఈవో శరత్ రాథోడ్ పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు.

కాటేదాన్ పయనీర్ కాన్సెప్ట్ స్కూల్ ఆవరణలో బోల్తా పడిన బస్సు

స్వాధీనం చేసుకున్న బెల్లంతో ఎక్సైజ్ పోలీసులు

అక్రమంగా నిల్వ ఉంచిన 7,700 కిలోల బెల్లం సీజ్

ఒకరి అరెస్ట్, పరారీలో ఇద్దరు

బండ్లగూడ, ఆగస్టు 6: లాతూర్ నుంచి హైదరాబాద్ మీదుగా నల్గొండ జిల్లాకు తరలిస్తున్న బెల్లం బస్తాలను రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్ కథనం ప్రకారం.. హైదర్‌గూడ వద్ద సోమవారం రాత్రి ముగ్గురు వ్యక్తులు ఓ కారులో అనుమానాస్పదంగా కనిపించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు అక్కడికి వెళ్లి చూడగా.. ఇద్దరు అక్కడి నుంచి పారిపోయారు. కారును తనిఖీ చేయగా.. అందులో 14 బస్తాల బెల్లం కనిపించింది. బేగంబజార్‌కు చెందిన డ్రైవర్ పరెస్ బాటి(19)ని అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో అసలు విషయం తెలుసుకున్న పోలీసులు.. హైదర్‌గూడ కేశవ్‌నగర్‌లో ఉన్న గోదాంలో నిల్వ ఉంచిన 7,740 కిలోల బెల్లాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. దీనితో పాటు 40 కిలోల పటిక బస్తా, రెండు బాటిళ్ల నాటు సారా, కారును స్వాధీనం చేసుకున్నారు. సొత్తు విలువ రూ. ఆరు లక్షలకు పైగానే ఉంటుందన్నారు. పారిపోయిన ఇద్దరు ఘన్‌శ్యాం దాస్, బంగ్‌గూటిని త్వరలోనే అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలిస్తామన్నారు. నిందితులు బెల్లంను మహారాష్ట్ర నుంచి దిగుమతి చేసుకుని హైదరాబాద్ మీదుగా తీసుకెళ్లి.. నల్గొండ జిల్లాలోని పలు గ్రామాల్లో విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. ఈ దాడిలో ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ జీవన్ కిరణ్, ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్సై, చల్లా రవి, సిబ్బంది శ్రీశైలం, సుధాకర్, సాయి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఐదేండ్ల బాలుడి అదృశ్యం

అబిడ్స్, ఆగస్టు 6: మంగళ్‌హాట్ పోలీసు స్టేషన్ పరిధిలో ఐదేండ్ల బాలుడు అదృశ్యమయ్యాడు. కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ ఎం.మహేశ్ కథనం ప్రకారం.. కిస్తి చమన్ ప్రాంతానికి చెందిన దుర్వేష్ కమల్ కుమారుడు ఐదేండ్ల కౌశిక్ సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో ఇంట్లో నుంచి వెళ్లి అదృశ్యమయ్యాడు. చుట్టుపక్కల గాలించినా ఫలితం లేకపోవడంతో బాలుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కీసర, ఆగస్టు 6: కీసర పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. కీసర మండల కేంద్రానికి చెందిన సైదులు ముదిరాజ్ (22) లారీ డ్రైవర్. సోమవారం రాత్రి కీసరలోని పెద్దమ్మ చెరువు సమీపంలో జేసీబీ చెడిపోయి ఆగిపోయింది. ఆ మార్గం మీదుగా లారీపై వెళ్తున్న సైదులు జేసీబీని చూసి ఆగిపోయాడు. జేసీబీ రిపేర్ చేసేందుకు అవసరమైన సామగ్రి ఇస్తుండగా.. అదే సమయంలో అంకిరెడ్డిపల్లి నుంచి వచ్చిన లారీ సైదులును ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. కీసర పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ దుకాణంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

అక్రమంగా తరలిస్తున్న 28 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం

సిటీబ్యూరో, ఆగస్టు 6 (నమస్తే తెలంగాణ): రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ముగ్గురిని సౌత్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేసి, 28 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నారు. డీసీపీ సుధీంద్ర కథనం ప్రకారం.. బహదూర్‌పురలోని రేషన్ దుకాణం నం.190 డీలర్ సయ్యద్ ఉర్ రహమాన్ కాగా, ఈ షాపును తన బంధువైన మీర్ మెహరాజ్ అలీ హస్మి నిర్వహిస్తున్నాడు. అయితే, పీడీఎస్ బియ్యాన్ని అక్రమ దందా చేసే డీలర్లకు నేరుగా సరఫరా చేసేందుకు హసన్‌నగర్‌కు చెందిన సయ్యద్ హమీద్‌తో చేతులు కలిపాడు. ఈ దుకాణంలో పనిచేసే హస్మి సహకారంతో రేషన్ దుకాణానికి వచ్చే బియ్యాన్ని అడ్డదారిలో హమీద్ వద్దకు తరలిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్, సివిల్ సప్లై అధికారులు రేషన్ షాపుపై దాడి చేయడంతో మెహరాజ్, సయ్యద్ హమీద్, సయ్యద్ హస్మి పట్టుబడ్డారు. లారీలో బియ్యం బస్తాలు ఎక్కిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. దుకాణం యజమాని పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

నిబంధనలకు విరుద్ధంగా బుక్స్ అమ్మకాలు

దూలపల్లి సెయింట్ మార్టిన్ విద్యార్థుల ఆందోళన

కుత్బుల్లాపూర్, ఆగస్టు 6: దూలపల్లి సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల ఎదుట విద్యార్థులు మంగళవారం నిరసనకు దిగారు. కళాశాలలో నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు పుస్తకాలను విక్రయిస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తూ.. ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రధాన గేటు వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు మాట్లాడుతూ.. కొంత కాలంగా కళాశాలలో నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలను విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. దీనికి తోడు అంతర్గతంగా జరిగే సెమిస్టర్ పరీక్షల్లో సైతం ఎవరైనా విద్యార్థులు ఫెయిల్ అయితే.. రూ.10 వేలు తీసుకొని పాస్ చేయిస్తున్నారని ఆరోపించారు. విద్యాహక్కు చట్టాన్ని నీరుగారుస్తున్న కళాశాల యాజమాన్యంపై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఇదే విషయంపై కళాశాల ఉద్యోగులను వివరణ కోరగా.. రెండు రోజుల కిందటే పుస్తకాలు అవసరమున్న వారే తీసుకోవాలని సర్క్యులర్ పెట్టామని, ప్రస్తుతం తాము పుస్తకాలను అమ్మడం లేదని చెప్పడం గమనార్హం.

ఔటర్ రింగ్‌రోడ్డుపై రోడ్డు ప్రమాదం

నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని ఢీకొన్న కారు.. ఒకరి మృతి

శంషాబాద్ రూరల్, ఆగస్టు 6: ఔటర్ రింగ్‌రోడ్డుపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఈ ఘటన మంగళవారం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి కథనం ప్రకారం.. ఊటుపల్లి గ్రామానికి చెందిన తోట్ల అంజయ్య (65) సోమవారం రాత్రి 8 గంటల సమయంలో తొండుపల్లి ఔటర్ రింగ్‌రోడ్డు జంక్షన్ పైకి ఎక్కి.. రోడ్డు దాటుతుండగా గచ్చిబౌలి వైపు నుంచి వచ్చిన కారు ఢీకొట్టింది. దీంతో అతడు పైకి ఎగిరి కారుపై పడిపోయాడు. కారు అద్దం తగలడంతో తల తెగిపోయి.. కారు లోపలి భాగంలోని వెనుక సీట్లో పడింది. దీంతో షాక్ గురైన కారు డ్రైవర్ పోలీసులకు సమాచారమిచ్చాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఊటుపల్లి గ్రామానికి చెందిన అంజయ్య సోమవారం రాత్రి ఆ సమయంలో ఔటర్ రింగ్‌రోడ్డుపైకి ఎందుకు వెళ్లాడు.. అనే విషయం ప్రశ్నార్థకంగా మారింది. ఈ ప్రమాదంపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

మద్యం మత్తులో గొడవ

బీరు బాటిల్‌తో స్నేహితుడి గొంతు కోసిన యువకుడు

దుండిగల్, ఆగస్టు 6: మద్యం మత్తులో జరిగిన గొడవలో ఇరువురిని ఆపేందుకు వెళ్లిన స్నేహితుడి గొంతుకోశాడు ఓ యువకుడు. ఈ ఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాగిల్లాపూర్‌లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. గాగిల్లాపూర్‌కు చెందిన మధుసూదన్(25), సాయికుమార్(26)సయ్యద్‌గౌస్(25) స్నేహితులు. ముగ్గురు రోజువారీ కూలీలు. సోమవారం కూలీ పనులు లేకపోవడంతో మధ్యాహ్నం ముగ్గురు కలిసి స్థానికంగా ఉన్న వైన్స్‌షాపు, పర్మిట్‌రూంలో మద్యం తాగారు. తాగిన మైకంలో మధుసూదన్, సాయికుమార్ మధ్య వివాదం చోటు చేసుకుని గొడవపడ్డారు. వీరిని అడ్డుకోబోయిన సయ్యద్‌గౌస్‌పై మధుసూదన్ ఆగ్రహంతో అక్కడే ఉన్న బీరు బాటిల్ పగులగొట్టి గొంతు కోశాడు. దీంతో సయ్యద్‌గౌస్‌కు గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ఆస్పత్రికి తరలించారు. గొడవపడిన ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన వృద్ధుడికి మూడేండ్ల జైలు

రంగారెడ్డి జిల్లా కోర్టులు, ఆగస్టు 6 (నమస్తే తెలంగాణ): బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన హనుమంత రావు (66) అనే వృద్ధుడికి మూడేండ్ల జైలు శిక్ష, రూ. 5,000 జరిమానా విధిస్తూ, బాధిత బాలికకు లక్ష రూపాయల పరిహారం అందించాలని ఆదేశిస్తూ రంగారెడ్డి జిల్లా ప్రత్యేక పోక్సో కోర్టు తీర్పునిచ్చింది. ప్రత్యేక పీపీ సునీత కథనం ప్రకారం.. బాధిత బాలిక కుటుంబం అల్కాపురి కాలనీలో ఉంటుంది. బాలిక ఇంటి పక్కనే అద్దె ఇంట్లో హనుమంత రావు కుటుంబం ఉంటుంది. నిందితుడు 2018, ఏప్రిల్ 23న సాయంత్రం ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారి పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. బాలిక తన తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో.. వారు ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. దర్యాప్తు పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడికి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

బస్సు కింద పడి మహిళ మృతి

మాదన్నపేట, ఆగస్టు 6: ఆర్టీసీ బస్సు అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటన మాదన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం.. బాలాపూర్ ప్రాంతానికి చెందిన రిటైర్డ్ ఏఎస్ఐ ఖాజా నసీరుద్దీన్ భార్య హిదాయత్ బేగంతో కలిసి యాక్టీవా వాహనంపై సైదాబాద్ మన్నత్ ప్లాజా మీదుగా వెళ్తుండగా.. పికెట్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు వెనుక చక్రాల కింద హిదాయత్ బేగం పడిపోయి, గాయాలతో చనిపోయినట్లు ఆమె భర్త ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-325893

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325884

CHITS

★ కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25 లక్షలు, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899. NT-326042

TOURS & TRAVELS

★ మహదేవ టూర్స్: 20/07 - చార్‌ధాం 14 క్షేత్రాలు రూ. 30 వేలు; 02/09 – కార్తీకంలో కాశీ 14 క్షేత్రాలు స్లీపర్ బస్ యాత్ర రూ. 25 వేలు; 25/09 – రామేశ్వరం 22 క్షేత్రాలు రూ. 18,500/–. Ph: 9908844377. NT-332607

OLD AGE HOME

★ త్రినేత్ర హోంకేర్: వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను, వంట/ఇంటి పని 24 గంటలు చూసుకోవడానికి మీ ఇంటివద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. Ph: 7396857799 / 7396753377. NT-325772

★ వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL–కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-331709

PLOT FOR SALE

★ క్లియర్ టైటిల్ కలిగిన HMDA & DTCP & RERA అప్రూవ్డ్ కలిగిన ప్లాట్స్ & రిసార్ట్ ప్లాట్స్ కొనుగోలు కస్టమర్స్ గారికి ఇదే మా ఆహ్వానం. 7981217883. NT-339538

★ కొండమడుగు నాగినేనిపల్లి విలేజ్ ఎయిమ్స్ నుండి 5 మినిట్స్ జర్నీలో 100 ఫీట్ రోడ్‌కి ఫార్మ్‌ల్యాండ్ & కాటేజెస్ per మంత్ 8 వేలు రెంటల్ ఇన్‌కమ్. 121 Sq.yds., 242 Sq. yds. (మార్కెటింగ్ పర్సన్స్ కావలెను) సంప్రదించండి: 8106173322, 8367482483. NT-339539

PLOT FOR SALE

★ TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 7569805677. NT-327662

★ Farm Plot at Kolanupaka Yadadri for 3,499/- per Sq.yrd. with Agarwood Plantation, High Return of 40 Lakhs on Plantation. Site visit: 9515109111. NT-332606

★ 75 ఎకరాల గ్రేటర్ కమ్యూనిటీ బిగ్ వెంచర్ నియర్ ఆలేరుయాదాద్రి, రిసార్ట్స్, కాటేజెస్, క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, ఎమినిటీస్ ఫ్రీ. Per Sq.yd. 5,000/–మాత్రమే. సంప్ర: 6304274859. NT-339543

HOUSES AND FLATS

★ Independent House for Sale at Banjara Hills, Gated Come. Flat for Sale and Rent at Banjara Hills. 9000755155. NT-326284

HOUSE FOR SALE

★ Kompally, Triplex Villa for Sale: Gated Community, Behind NCL Colony, 238 Sq.yds., 5 BHK, 3545 Sft., N/E Facing, Internal Lift @ 3.60 Cr. Cont: 9440631039. NT-332564

REAL ESTATE

★ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్: నాణ్యమైన మెటీరియల్, అతి తక్కువ ధరలో (1,699- Sq.ft. నుండి ప్రారంభం)తో మీ ఇల్లు కట్టి ఇవ్వబడును. 9346520118. NT-331710

WANTED

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899. NT-325783-All

CHANGE OF NAME

★ I, *SHINY LATHA*, D/o. Pedda Venkatappa Hanumanthu, R/o. Flat No. 401, Sunrise Home Apartment, Road No. 4B, Panchavati Colony, Manikonda, R.R. District, TS. *Passport No. P7055190* have Changed My Name to *PEDDA VENKATA SHINY LATHA*. NT-336651

★ I, *SHINY LATHA*, D/o. Pedda Venkatappa Hanumanthu, R/o. Flat No. 401, Sunrise Home Apartment, Road No. 4B, Panchavati Colony, Manikonda, R.R. District, TS. In My *Passport No. P7055190* My Father's Name mentioned incorrect as *PEDHA VENKATA HANUMANTHU* instead the actual & correct Name is *PEDDA VENKATAPPA HANUMANTHU*. NT-336651

CHANGE OF NAME

★ I, SEERA CHANDRA SHEKAR, S/o. Seera Gowru Naidu, R/o. F.No. 103, 1st Floor, Sai Nagar Colony, Balapur have Changed My Name SEERA CHANDRASEKHAR to "SEERA CHANDRA SHEKAR". NT-PB

★ I, SAUGATA ROY, F/o. Master Aayushmaan Roy, declare that his Name has been Changed from AAYUSHMAAN ROY to KAARTHIKEYAN SRI ROY for all purposes, vide Affidavit No. 40AA213842, Dated 3rd August, 2024. NT-18716

★ I, AMBAREESH VENUGOPAL CHITTOOR, S/o. Venugopal Chittoor, R/o. Godavari Homes, Quthbullapur, Medchal-Malkajgiri Dist., have Changed My Minor Daughter's Name from K.A.LEKHYA to LEKHYA AMBAREESH KARNAM for all future purposes. NT-18696

★ I, AMBAREESH VENUGOPAL CHITTOOR, S/o. Venugopal Chittoor, R/o. Godavari Homes, Quthbullapur, Medchal-Malkajgiri Dist., have Changed My Minor Daughter's Name from K.A.NAKSHATHRA to NAKSHATHRA AMBAREESH KARNAM for all future purposes. NT-18693

★ I, GARAPATI ACHYUTH KUMAR, S/o. Garapati Venakteshwara Rao, R/o. 6-3-661/4/3, Sangeeth Nagar, Somajiguda, Hyderabad-500 082 have Changed My Name to ACHYUTH GARAPATI for all purposes. NT-338726

LOST

★ I, S.LAXMI, W/o. S.Gangadhar, R/o.6-5-104/3/1, Katedan, R.R. Dist.-52. Lost My Original Sale Deed Document bearing No. 4994/2000, Dated 06-11-2000, while I'm travelling to Xerox Shop from My home. Plz Call if found Ph: +91 9701813270. NT-331713

★ I, Smt. YEMPALLA MADHAVI, W/o. Yempalla Mahender Reddy, Age: 47 Yrs., R/o. 8-6-872, Plot No: 109, Christian Colony, Hasthinapuram, Saroor Nagar, Rangareddy Dist., TG-070. Lost My Original Passport bearing No: 2251073, while shifting the house. If any found, pls. Call: 9490192147. NT-332568

★ I, YEMPALLA MAHENDER REDDY, S/o. Yempalla Balreddy, R/o. 8-6-872, Plot No: 109, Christian Colony, Hasthinapuram, Saroor Nagar, Rangareddy Dist., TG-070. Lost My Original Passport bearing No: 2251073, while shifting the house. If any found, pls. Call: 9391003241. NT-332503

★ I, AKHILA YECHURY, D/o. Sitaram Yechury, Lost the Original Document bearing No. 4596 of 1985 for Flat 3-G, Block B, Samrat Residential Complex, Saifabad, Hyderabad-500 004 pertaining to My Grandmother Yechury Kalpakam when renovation work was undertaken at the Flat. If anyone finds it, please Call: 9393467950. NT-Prasad

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857
9182777202 | 9182777125 | 9182777126 | 9182777806 | 9182777209 | 9182777805 | 9182777204 | 9182777205

క్లెయిమ్ చేయని వాహనాల బహిరంగ వేలం

ప్రభుత్వానికి రూ. 91.43 లక్షల ఆదాయం

సిటీబ్యూరో, ఆగస్టు 6 (నమస్తే తెలంగాణ): వివిధ కారణాలతో నగర పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలను ఆయా యజమానులు స్వాధీనం చేసుకోకపోవడంతో గోషామహల్ స్టేడియంలో మంగళవారం కార్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి నేతృత్వంలో బహిరంగ వేలం వేశారు. 1161 వాహనాలను వేలం వేయగా.. అందులో 500 మంది బిడ్డర్స్ పాల్గొని 1093 వాహనాలను దక్కించుకున్నారు. ఇందులో 1072 ద్విచక్ర, 16 త్రిచక్ర, ఐదు నాలుగు చక్రాల వాహనాలు ఉన్నాయని, ఈ వేలంలో రూ. 80.35 లక్షలు, అలాగే, 68 వాహనాలు స్క్రాప్ కండిషన్‌లో ఉన్నాయని, వాటిని విక్రయించగా రూ. 11,08,500 వచ్చినట్లు వెల్లడించారు. ఈ వేలంలో రూ. 91,43,500 ఆదాయాన్ని ప్రభుత్వ ట్రెజరీలో డిపాజిట్ చేసినట్లు తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న పోలీసు అధికారులు

కులం పేరుతో దూషించారని ప్రియుడి ఆత్మహత్య

మూసాపేట, ఆగస్టు 6: యువకుడిని కొట్టి, అతడి ఇంటిపై దాడి చేసి, కులం పేరుతో దూషించడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఏసీపీ శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్ ముత్తు కథనం ప్రకారం.. కూకట్‌పల్లి శంషీగూడలోని మహంకాళీనగర్‌కు చెందిన సునీల్ (22) ఎంఎన్ఆర్ కాలేజీలో డిగ్రీ చదువుతున్నాడు. అదే కాలనీకి చెందిన యువతి (21) డిగ్రీ చదువుతోంది. వీరిద్దరు మూడేండ్లుగా ప్రేమించుకుంటున్నారు. సునీల్ ఎస్సీ కులం, యువతి ఇతర కులం కావడంతో గతంలో రెండు కుటుంబాల మధ్య గొడవలు జరిగాయి. అయినా వీరిద్దరి మధ్య ప్రేమాయణం కొనసాగుతోంది. గమనించిన యువతి సోదరుడు వేణు శనివారం సాయంత్రం నిజాంపేట రోడ్డులోని కొలను రాఘవరెడ్డి గార్డెన్ సమీపంలో ఉన్న వైన్స్ వద్ద సునీల్‌ను గమనించి.. మరో సోదరుడైన భరత్‌తో కలిసి సునీల్‌పై బీరు సీసాతో దాడి చేశాడు. స్థానికుల సహాయంతో సునీల్ దవాఖానకు వెళ్లి.. చికిత్స చేయించుకొని ఇంటికి వెళ్లాడు. ఇంటికి వచ్చిన సునీల్‌ను గమనించిన యువతి, యువతి తల్లి రాజేశ్వరి, సోదరులు వేణు, భరత్ కలిసి మరోసారి సునీల్ ఇంటి వద్దకు వచ్చి.. కులం పేరుతో దూషిస్తూ, రాళ్లు, కర్రలతో దాడి చేశారు. అనంతరం ఇరు కుటుంబాలు ఒకరిపై మరొకరు కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసులు పెట్టుకున్నారు. ఇంటికి చేరుకున్న సునీల్ రాత్రి అందరూ నిద్రపోయిన తర్వాత.. తన చావుకు కారణం యువతి, యువతి బంధువులు.. అని తల్లిదండ్రులకు మెసేజ్ పెట్టి.. ఊరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సునీల్ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు యువతి, రాజేశ్వరి, వేణు, భరత్‌పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

నిలిచిపోయిన ఉప్పల్ స్కైవాక్ లిఫ్టు

లిఫ్టులో చిక్కుకున్న విద్యార్థులు

డోర్స్ తెరవడానికి ఇబ్బంది పడ్డ పోలీసులు, సిబ్బంది

ఉప్పల్, ఆగస్టు 6: వరంగల్ బస్టాండ్ సమీపంలోని ఉప్పల్ స్కైవాక్ లిఫ్టు మంగళవారం ఒక్కసారిగా నిలిచిపోయింది. లిఫ్టు తలుపులు తెరుచుకోకపోవడంతో అందులో ఉన్న ముగ్గురు విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. అప్రమత్తమైన ప్రయాణికులు వెంటనే పోలీసులకు, సిబ్బందికి సమాచారమిచ్చారు. ఈ మేరకు అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని లిఫ్టు డోర్స్ ఓపెన్ చేయడానికి నానా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. చివరకు కట్టర్ సహాయంతో డోర్స్ తెరిచి, అందులోని విద్యార్థులను బయటకు పంపించారు. లిఫ్టులో ఉన్న విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

మీర్‌పేటలో అదృశ్యం.. తిరుపతిలో ప్రత్యక్షమైన బాలుడు

తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

బడంగ్‌పేట, ఆగస్టు 6: మీర్‌పేటలో అదృశ్యమైన బాలుడు తిరుపతిలో ప్రత్యక్షమయ్యాడు. బాలుడు అదృశ్యమయ్యాడా..? ఎవరైనా కిడ్నాప్ చేశారా..? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దాసరి నారాయణరావు కాలనీలో నివాసముండే మధుసూదన్ రెడ్డి, కవిత దంపతుల కుమారుడు 13 ఏండ్ల మహేందర్ రెడ్డి (లిట్టు) ఓ ప్రైవేట్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం సాయంత్రం 3.45 గంటల సమయంలో ట్యూషన్‌కు పోయి వస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లాడు. సాయంత్రమైనా బాలుడు ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు. మీర్‌పేట పోలీసులకు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. బాలుడి ఆచూకీ కనుగొనేందుకు నాలుగు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. సీసీ పుటేజీల ఆధారంగా బాలుడి కదలికలను పోలీసులు కనిపెట్టారు. ఓ ద్విచక్ర వాహనంపై ఎక్కి బాలుడు వెళ్తున్నట్టు పోలీసులు గుర్తించారు. ఆ వాహనం నంబర్ ప్లేట్ ఆధారంగా పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లలో బాలుడి కోసం నిఘా పెట్టారు. బాలుడు మలక్‌పేట నుంచి కాచిగూడ రైల్వేస్టేషన్ పోయాడని, కాచిగూడ నుంచి తిరుపతికి వెళ్లాడు. తిరుపతిలో దైవ దర్శనం చేసుకొని.. ఒకరి దగ్గర ఫోన్ తీసుకొని తల్లిదండ్రులకు కాల్ చేశాడు. వస్తున్నానంటూ.. తల్లిదండ్రులతో చెప్పాడు. ఈ విషయాన్ని తల్లిదండ్రులు వెంటనే మీర్‌పేట పోలీసులకు తెలిపారు. మీర్‌పేట పోలీసులు తిరుపతి దేవస్థానం పరిధిలో ఉన్న పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే స్పందించిన తిరుపతి పోలీసులు.. బాలుడిని మీర్‌పేట పోలీసులకు పంపిస్తున్నట్లు సమాచారమిచ్చారు. అక్కడి నుంచి నేరుగా మీర్‌పేట పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చిన ఇన్‌స్పెక్టర్ నాగరాజు.. బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు. బాలుడు క్షేమంగా ఇంటికి చేరుకోవడంతో అదృశ్యం కథ సుఖాంతం కావడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. తిరుపతికి ఎందుకు వెళ్లావంటూ బాబును పోలీసులు ప్రశ్నించారు. దేవుడిని దర్శించుకునేందుకు వెళ్లినట్టు బాబు చెప్పాడు. డబ్బులు ఎక్కడివని పోలీసులు ప్రశ్నించగా.. దాచుకున్న పాకెట్ మనితో వెళ్లినట్టు తెలిపాడు. ఇప్పటి వరకు 15 సార్లు అమ్మ నాన్నతో కలిసి తిరుపతి వెళ్లినట్టు చెప్పాడు. బాబు క్షేమంగా ఇంటికి వచ్చేందుకు సహకరించిన ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి, విజయలక్ష్మి, మీర్‌పేట పోలీసులు, మీడియా ప్రతినిధులకు బాలుడి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



మహేందర్ రెడ్డిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు